క్లుప్తంగా

వీడీసీ కార్యవర్గం

కుంటాల: మండలంలోని సూర్యాపూర్‌లో వీడీసీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొంతుల శివాజీ, ఉపాధ్యక్షుడిగా బక్కి భోజన్న, సభ్యులుగా కుంటి ఆశన్న, గొల్ల గజ్జారాం, ఆయిటి రవి, వాసాల నరేశ్, పల్లె భూషణ్, తుంగ వేణు తదితరులు ఎన్నికయ్యారు.

4 నుంచి నృత్య ప్రదర్శన

ముథోల్: మండలంలోని ఆష్ట రామాలయంలో ఈనెల 4 నుంచి ఆరో తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శాస్త్రీయ నృత్య పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల నుంచి కళాకారులు వస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కళాకారులు తమ పేర్లను శ్రీరామాలయ కమిటీ వద్ద నమోదు చేసుకోవాలని కమిటీ చైర్మన్ సంతోష్‌రెడ్డి, నిర్వాహకులు రావుల శ్రీనివాస్ తెలిపారు.

కామోల్‌లో గీతా మహాయజ్ఞం


యజ్ఞంలో పాల్గొన్న దంపతులు

భైంసారూరల్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కామోల్ గ్రామ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం గీతమహాయజ్ఞ పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు తరలివచ్చారు. స్వాములు ఆలయంలో రామనామస్మరణ, భజనలు చేస్తున్నారు.

ఘనంగా పల్లకి ఊరేగింపు

ఖానాపూర్: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల ఉత్సవమూర్తులతో బుధవారం పట్టణంలోని శివాజీనగర్, అంబేద్కర్ నగర్ తదితర కాలనీల్లో స్వామివారి షావా(పల్లకి) ఊరేగింపును నిర్వహించారు. హనుమాన్ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు. అర్చకులు కీర్తి రాఘవశర్మ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

బాసరలో యాచకుడి మృతి

బాసర: మండలకేంద్రంలోని సరస్వతీ ఆలయం కోటిగాజుల మండపం వద్ద యాచించుకుంటూ జీవనం సాగించే లక్ష్మణ్(40) మృతి చెందినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. అతడి వద్ద ఉన్న ఆధార్ ఆధారంగా నిజామాబాద్ జిల్లా నవీపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా పోలీసులకు సమాచారమిచ్చి మృతదేహాన్ని భైంసా ఏరియాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

గోదాం తనిఖీ

ముథోల్: మండలకేంద్రంలోని ఎమ్ఎల్ఎస్ గోదాంను బుధవారం తహసీల్దార్ శ్రీకాంత్ తనిఖీ చేశారు. వివిధ గ్రామపంచాయతీలకు సరఫరా అయ్యే సన్నబియ్యం రికార్డులను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తూకంలో మోసం లేకుండా డీలర్ సాయంతో నేరుగా చౌకధరల దుకాణాలకు చేరవేయాలని సూచించారు. ఆయన నారాయణ్‌పటేల్ తదితరులున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


తీగలపై పడిన ఇనుప పైపు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తాలో భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. వివరాల్లోకి వెళితే సోమవారం రంజాన్ పండగ సందర్భంగా చౌరస్తాలో వివిధ రకాల బ్యానర్లను ఏర్పాటు చేశారు. బుధవారం వాటిని మున్సిపల్ సిబ్బంది తొలగిస్తుండగా ఓ బ్యానర్‌కు సంబంధించిన ఇనుప పైపు పై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగల లైన్‌కు తగలడంతో ఒకేసారి మంటలు చెలరేగాయి. భయభ్రాంతులకు గురైన మున్సిపల్ సిబ్బంది, స్థానికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. అనంతరం విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఉద్యోగులకు సన్మానం


ఆర్ఐ నరేశ్‌ను సన్మానిస్తున్న సభ్యులు

భైంసాటౌన్: ఇటీవల పదోన్నతి పొందిన పలువురు ఉద్యోగులను టీఎన్జీవోస్ భైంసాశాఖ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. పట్టణంలోని టీఎన్జీవోస్ భవన్‌లో ఆర్ఐ నరేశ్, గ్రేడ్–1 వసతిగృహ సంక్షేమాధికారి కవితకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. టీఎన్జీవోస్ భైంసాశాఖ అధ్యక్షుడు శ్రీహరి, కార్యదర్శి ఆకాశ్, హెచ్‌డబ్ల్యూవో జిల్లా అధ్యక్షుడు సుజయ్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

రాజ్యాంగ రక్షణకు పాటుపడాలి

- డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు
- గ్రామాల్లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్


రత్నాపూర్‌కాండ్లీలో పాల్గొన్న శ్రీహరిరావు, నేతలు


సారంగపూర్: బీరవెల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్‌రూరల్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు అన్నారు. బుధవారం నిర్మల్‌రూరల్ మండలంలోని రత్నాపూర్ కాండ్లీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి బాపూజీ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగాన్ని రక్షించుకుందామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేసి రాజ్యాంగ పీఠిక ప్రదర్శన చేపట్టారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు కుంట వేణుగోపాల్, ఒడ్నాల రాజేశ్వర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, కార్యక్రమ మండల ఇన్‌చార్జి బొజ్జారం పటేల్, మాజీ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, కొండ్రు రాంరెడ్డి, విలాస్, సాగర్ పాల్గొన్నారు.

సారంగపూర్: రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని జైబాపు.. జైభీమ్.. జై సంవిధాన్ మండల ఇన్‌చార్జి, భైంసా ఏఎంసీ చైర్మన్ సిందేకర్ ఆనంద్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని బీరవెల్లి, ప్యారమూర్ గ్రామాల్లో జైభీమ్.. జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ శంకర్‌రెడ్డి, సురేందర్, రాజేశ్వర్, ముత్యంరెడ్డి, సత్యపాల్‌రెడ్డి, ఓలాత్రి నారాయణరెడ్డి, మధుకర్, భోజాగౌడ్ నాయకులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్, టెంబరేణి గ్రామాల్లో జై బాపు.. జైభీమ్.. జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, రాంపూర్ మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, నిర్మల్ ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, రవి, ఉమామహేశ్వర్, ప్రణవ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మణచాంద: చామన్‌పెల్లిలో నాయకుల ప్రతిజ్ఞ

లక్ష్మణచాంద: రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్ పేర్కొన్నారు. మండలంలోని తిర్పెల్లి, చామన్‌పెల్లి, చింతల్‌చాంద గ్రామాల్లో జైబాపు..జై భీమ్..జై సంవిధాన్ నిర్వహించారు. కుమురం భీం, శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. నిర్మల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, బిట్లింగ్ నారాయణ, ఓస రాజేశ్వర్, సిరాజ్, భీమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు నివాళి

ఖానాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బానిసత్వానికి వ్యతిరేకంగా మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన తొలి తెలంగాణ బహుజన విప్లవ వీరుడు పాపన్న గౌడ్ అని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో శంకర్‌గౌడ్, దొనికెల పరమేశ్వర్ గౌడ్, రాజేందర్‌గౌడ్, దుర్గం వెంకాగౌడ్, మల్లేశ్ గౌడ్, రమేశ్‌గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులున్నారు.

ముథోల్: మండలకేంద్రంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


ముథోల్‌లో గౌడ సంఘం సభ్యుల నివాళి

కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌గౌడ్, కార్తీక్‌గౌడ్, కృష్ణగౌడ్, దేవేందర్‌గౌడ్, దత్తాత్రి గౌడ్, గంగాధర్‌గౌడ్ తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు మిత్రుల అండ


రాచాపూర్‌లో సాయం అందిస్తున్న మిత్రులు


ముథోల్ : ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన నీలి రాములు మృతి చెందాడు. నీలి రాములు కుమారుడు నర్సయ్యతో కలిసి మండలంలోని వడ్యాల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదోతరగతి చదివిన మిత్రులు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా వారు జమ చేసిన రూ.22,800లను మిత్రుడు నర్సయ్యకు అందించి ఔదార్యం చాటుకున్నారు. రాజశేఖర్, సంతోష్, శ్రీనివాస్ ఉన్నారు.

ముథోల్: మండలంలోని వఠోలికి చెందిన క్యాస్తు సురేశ్ మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి మిత్రులు అండగా నిలిచారు. ముథోల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–01లో అతడితో కలిసి పదో తరగతి చదివిన మిత్రులు రూ.36వేలు జమ చేశారు. బుధవారం బాధితుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి నగదు అందించారు.

మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

భైంసారూరల్: మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని ఎస్సై శంకర్ సూచించారు. బుధవారం మండలంలోని ఇల్‌గాం గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వెంట అన్ని పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ఏఎస్సై మారుతి, పోలీసులు ఉన్నారు.

లోకేశ్వరం: వాహనాలు అతివేగంగా నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని పంచగుడి వంతెన వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్సై దిగంబర్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.


లోకేశ్వరం : తనిఖీ చేస్తున్న ఎస్సై అశోక్, సిబ్బంది

సంక్షిప్త వార్తలు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ గ్రామానికి చెందిన కుంచెపు పోసానికి రూ.26వేలు, ఓలా గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ తండాకు చెందిన జ్యోతిబాయి, ఆడె సుమన్‌కు రూ.12వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. బుధవారం ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు బీజేపీ నాయకులు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మౌనిక నవీన్, ఎంపీటీసీ కట్ట రవి, మునీశ్వర్ రాజు, కుభీర్ రాజన్న, రమేశ్, సబ్బని ముత్తన్న, రొడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన అయిర చిన్నయ్యకు రూ.54వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరైంది. బుధవారం సదరు చెక్కును మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సయ్య, పోతారెడ్డి, అహ్మద్ ముక్తార్, సాద ప్రశాంత్, సురేందర్, భోజారెడ్డి, బట్టు భోజన్న, అట్ల ముత్యంరెడ్డి తదితరులు ఉన్నారు.

రేషన్ షాపు ఏర్పాటుకు వినతి

బాసర: మండలకేంద్రంలోని రవీంద్రాపూర్, శారద నగర్ కాలనీలకు కలిపి రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని బుధవారం ఆయా కాలనీల ప్రజలు తహసీల్దార్ పవన్‌చంద్రకు వినతిపత్రం అందించారు. స్పందించిన తహసీల్దార్.. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఫరూక్ అహ్మద్, సంతోష్, బాలు, రామేశ్వర్, అశోక్, అనిల్, సాంబాజీ, పప్పు, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

కేజీబీవీలో మాక్ అసెంబ్లీ

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ కేజీబీవీ ఆవరణలో బుధవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులే ప్రజాప్రతినిధులుగా మారి అధికార, ప్రతిపక్షాల హోదాల్లో చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. కేజీబీవీ ప్రత్యేకాధికారి సునీతరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షాపరులకు భిక్ష

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ దీక్షాపరులకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి బుధవారం భిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం స్వాములు సతీశ్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. దీక్షాపరులు, గ్రామస్తులు తదిరులున్నారు.

పూజలు

కుంటాల: మండలంలోని ఓలా శివారులోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ దీక్షాపరులు ప్రత్యేక పూజలు చేశారు. సింధూర సేవ చేసి తమలపాకులపై శ్రీరామ అని రాసి అంజన్నకు దండగా వేశారు. దోషాలు తొలగిపోవాలని ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గురుస్వామి నరేశ్, దీక్షాపరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

భైంసాటౌన్: యువత ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అఖిల భారత హనుమద్దీక్షా పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని గణేశ్‌నగర్ మున్నూరు కాపు సంఘ భవనంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి మాలధారణ చేసి ప్రవచనాలు చెప్పారు. భైంసా విభాగం సభ్యులు దత్తాత్రి, దీక్షాపరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సత్యసాయి ట్రస్ట్ సౌజన్యంతో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని డిపో మేనేజర్ కె.పండరి ప్రారంభించారు. ప్రయాణికుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసిన సత్యసాయి ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమములో అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ ఎ.ఆర్.రెడ్డి కంట్రోలర్లు, సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రయాణికులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని సుర్జాపూర్, మస్కాపూర్, తర్లపాడ్, తదితర గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎంసీ వైస్‌చైర్మన్ మాజిద్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు దయానంద్, నిమ్మల రమేష్, మండల కార్యదర్శి షబ్బీర్‌పాషా, బీజేపీ మండలాధ్యక్షుడు ఉపేందర్, తోట సత్యం, శంకర్, గంగాధర్ ఉన్నారు.

సన్మానం

కుంటాల: మండలకేంద్రానికి చెందిన అరిగెల పండరి కుమారుడు అరుణ్, ప్యాదరి గజ్జారాం కుమారుడు శ్రీనివాస్ ఇటీవల అగ్నివీర్‌కు ఎంపికయ్యారు. బుధవారం స్థానిక వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ దీక్షాపరులు వారిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గురుస్వాములు బుజంగం గణపతి, ఒడ్నం రమేశ్, ఒ.కృష్ణ, దోనిగామ రాజు, ముత్యం, గడ్‌చాంద రాజేశ్వర్, అయ్యవార్ల నవీన్, సురేశ్, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, పీరాజీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో నిర్మించాలి


పనులు ప్రారంభిస్తున్న అధికారులు

సోన్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని హౌసింగ్‌శాఖ ఏఈఈ షరీఫ్ అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని సంఘంపేటలో 42 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా.. బుధవారం ఐదు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. త్వరలో మిగతా ఇళ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రియాంకరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


మామడ మండలంలోని ఫారెస్ట్ ఏరియాలో ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్డుపై లేస్తున్న దుమ్ము

దుమ్ము లేస్తోంది..


ఖానాపూర్ శివారులో..

జిల్లా కేంద్రం గుండా వెళ్తున్న 61వ జాతీయ రహదారి (నిర్మల్–ఖానాపూర్) నిర్మాణ పనులు మూడేళ్లుగా కొన సాగుతున్నాయి. మామడతోపాటు, ఖానాపూర్ శివారు ఫారెస్ట్ రేంజ్ ఏరియాల్లో ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ల వద్ద సర్వీస్ రోడ్డుపై దుమ్ము లేస్తుండటంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో ఏయే ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు జంకుతున్నారు. దుమ్ము లేవకుండా రోడ్డుపై నీళ్లు చల్లించాలని అధికారులను వేడుకుంటున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

సోలార్.. పరార్

కడెం: దొంగల నుంచి రక్షణ కోసం నగరాలు, పట్టణాల్లో ఒకప్పుడు భవనాల చుట్టూ సోలార్‌కంచె ఏర్పాటు చేసుకునే వారు. ప్రస్తుతం కడెం మండలంలో దొంగలు, కోతుల బారి నుంచి ఇంటిని.. అటు వన్యప్రాణుల నుంచి పంటలు కాపాడుకునేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు.


పెద్దూర్‌లో ఓ ఇంటి ప్రహరీ చుట్టూ సోలార్ ఫెన్సింగ్


బెల్లాల్ సమీపంలో మొక్కజొన్న చేను చుట్టూ ఏర్పాటు చేసిన సోలార్ కంచె

‘అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలి’

భైంసాటౌన్: పట్టణంలోని శివారుకాలనీల్లో అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలని కాలనీవాసులు పలువురు వాపోయారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో ఏఎస్పీ అవినాష్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. కాలనీలో కొన్నినెలలుగా పెరుగుతున్న చోరీలను అరికట్టాలని కోరారు. కొందరు బహిరంగ మద్యపానం చేస్తుండడంతో మహిళలు, యువతులు భయాందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కాలనీలో రాత్రి గస్తీ పెంచి నేరాలు అరికట్టాలని ఏఎస్పీని కోరారు. ఏఎస్పీని కలిసినవారిలో కాలనీవాసులు కాంబ్లే సాహెబ్ రావు, కాంగ్రెస్ నాయకుడు నుమాన్, యూత్ అధ్యక్షుడు గోవర్ధన్, మండలాధ్యక్షుడు దీక్షిత్, ఓం ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

ముగిసిన ‘పది’ పరీక్షలు


సోన్: లెఫ్ట్ పోచంపాడ్ గురుకులంలో పరీక్ష రాసి వస్తున్న విద్యార్థినులు


తానూరు: ఎల్విలోని పరీక్ష కేంద్రం వద్ద..


కుంటాల పరీక్ష కేంద్రం వద్ద..

సోన్: గత నెల 21న ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు బుధవారం ముగిశాయి. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, లెఫ్ట్ పోచంపాడు గురుకులంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్లు నర్సయ్య, ఆరాధన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కేంద్రాల్లో వందశాతం విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు పేర్కొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 168 మంది, లక్ష్మణచాంద పరీక్ష కేంద్రంలో 172 విద్యార్థులు హాజరైనట్లు సీఎస్‌లు భూషణ్, మోహన్ తెలిపారు.

తానూరు: మండలకేంద్రంతోపాటు భోసి, ఎల్వి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో 448 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరవగా 447 మంది పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో నరేందర్ తెలిపారు.

కుంటాల: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం నిర్వహించిన సాంఘీకశాస్త్రం పరీక్షకు 199 మంది విద్యార్థులకు గాను వందశాతం హాజరైనట్లు చీఫ్ సూపరిండెంటెంట్లు రాజేశ్వర్, డీవో పురుషోత్తం తెలిపారు. ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సంప్రదాయాలపై అవగాహన

భైంసారూరల్: దేశంలోని వివిధ వర్గాల ప్రజల సంస్కృతీ, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని వాలేగాం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాధిక అన్నారు. బుధవారం మండలంలోని వాలేగాం ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరియాణా రాష్ట్ర సంస్కృతి, వేషధారణ, భాష, ఆహార పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.